# టూరిజం ఎకానమీ నిర్మాణం పై దేశంలో తొలిసారిగా నిర్వహించిన జాతీయ సదస్సు

-హైదరాబాద్‌ను ఇండియాస్ వీకెండ్ క్యాపిటల్"గా ఆవిష్కరించే లక్ష్యంతో స్థానిక టూరిజం ఎకోసిస్టమ్ బలోపేతంపై ప్రత్యేక దృష్టి
- ఈరోజుల్లో టూరిజం హాబీ కాదు జీవనశైలి: జయేశ్ రంజన్

వివరాలు 4లో..




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం 16 నవంబర్ 2025 www.prajajyothinews.com పేజీలు :10




# ఉత్తమ డాక్టర్లుగా ఎదగాలి

## - ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి
## - పట్నం మహేందర్ రెడ్డి జనరల్ హాస్పిటల్ వైద్య కళాశాలలో ఘనంగా ఓరియంటేషన్ కార్యక్రమం



చేవెళ్ల నవంబర్ 15(ప్రజా జ్యోతి): వైద్య విద్యార్థులు భవిష్యత్తులో ఉత్తమ డాక్టర్లుగా ఎదిగి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ వైద్య కళాశాల చైర్మన్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని పట్నం మహేందర్‌రెడ్డి జనరల్ ఆసుపత్రి వైద్య కళాశాలలో నూతన వైద్య విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి వైద్య కళాశాల చైర్మన్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... వైద్య విద్యార్థులు భవిష్యత్తులో 4లో..

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజాసేవలో ప్రతినిత్యం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ నవంబర్ 15 (ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి పలు వినతులు,



9లో..

## అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి



2లో..

# రక్తదాన శిబిరంలో 150 మంది ఉపాధ్యాయుల



**సికింద్రాబాద్, నవంబర్ 15 (ప్రజా జ్యోతి )** మారేడ్పల్లి మండల ఉప విద్యాధికారి, మండల ఉప పర్యవేక్షణాధికారి ఆధ్వర్యంలో చిలకలగూడ విద్యా విహార్ హైస్కూల్ ప్రాంగణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర విద్యా సలహా మండలి సభ్యులు, తెలంగాణ విద్య పరిరక్షణ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ హరగోపాల్ హాజర య్యారు.

ఈ రక్తదాన శిబిరంలో జిల్లా విద్యాధికారి రోహిణి , జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి , మండల ఉప విద్యాధికారి బాలు నాయక్ , మండల ఉప పర్యవేక్షణాధికారి మదన్ మోహన్ రెడ్డి , రెడ్ క్రాస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. శిబిరాన్ని ప్రారంభించిన ప్రొఫెసర్ హరగోపాల్ ఉపాధ్యాయులు విద్యతో పాటు సామాజిక సేవలో పాల్గొనడం అభినందనీయమ ని పేర్కొన్నారు. నాణ్యమైన విద్య అందించాలంటే రాష్ట్ర ప్రభుత్వం విద్యశాఖకు కనీసం 15% బడ్జెట్ కేటాయించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించా రు. జిల్లా విద్యాధికారి రోహిణి మాట్లాడుతూ, మారేడ్పల్లి మండలంలో చేపట్టిన ఈ రక్తదాన శిబిరం జిల్లాకే ఆదర్శమని, మిగతా మండలాల్లో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి ఉపాధ్యాయులు విద్యబోధనతో పాటు సామాజిక బాధ్యత నిర్వహిస్తూ రక్తదానం చేయడం ఎంతో ప్రశంసనీయం అన్నారు. రక్తదాన శిబిరం లో మొత్తం 150 మంది ఉపాధ్యాయులు పాల్గొని 81 మంది స్వచ్ఛందంగా రక్త దానం చేశారు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మండల ఉత్తమ ఉపాధ్యాయులను, అలాగే వివిధ పాఠశాలలకు సేవలందించిన దాతలను సన్మానించారు.

# పీర్జాదిగూడ ప్రగతికి నమూనా..!

## - పరిశోధన విద్యార్థులతో జరిగిన ముఖాముఖిలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి

**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ ప్రగతికి నమూనా అని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం భౌగోళిక శాస్త్ర విభాగం, ఐసీఎస్ఎస్ఆర్ సౌజన్యంతో దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన సుమారు 30 మంది (దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన) పరిశోధన విద్యార్థులు, వివిధ యూనివర్సిటీల అధ్యాపకులు, ఉద్యోగులు శనివారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం పరిశోధన విద్యార్థులతో జరిగిన "స్టూడెంట్స్ విత్ మేయర్" ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను సమగ్రంగా వివరించారు. ముఖ్యంగా పార్కులు, తడి, పొడి చెత్త సేకరణ, ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పార్కు, వైకుంటధామం, కోవిడ్ సెంటర్ నిర్వహణ, వార్డు ఆఫీసర్స్ వ్యవస్థ, సెట్విన్ బ్రాంచ్ ఏర్పాటు, విద్యావాలంటీర్ల నియామకంతో పాటు ప్రజల భాగస్వామ్యం తో చేపట్టిన అనేక అభివృద్ధి పనులు, వాటి వలన ప్రజలకు కలుగుతున్న మేలును మాజీ మేయర్ దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన పరిశోధన విద్యార్థులకు వివరించడంతో పాటు విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు మాజీ మేయర్ సమాధానాలు చెప్పారు. ప్రజలకు సేవ చేయాలనే తమ సంకల్పం ఉంటే ప్రభుత్వ సహకారంతో అనేక అభివృద్ధి పనులు చేయొచ్చన్నారు.



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక శాఖ మాజీ మంత్రి కేటీఆర్ రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు ప్రత్యేక నిధులు ఇచ్చి అభివృద్ధి పనులను ప్రోత్సహించడం జరిగిందన్నారు. ఈ క్రమంలోనే పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి వైకుంఠదామంను వీక్షించి, అందులో ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పరిశోధన విద్యార్థుల పీల్డ్ విజిట్, ట్రైనింగ్ కో-ఆర్డినేటర్ ఉషా, డా. సుదర్శన్, వివిధ రాష్టాలకు, విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ విజయం ప్రజల తీర్పు రేవంత్ రెడ్డి పాలనపై నమ్మకమే నవీన్ యాదవ్ గెలుపు: గూడ ఐలయ్య గౌడ్

**కుత్బుల్లాపూర్ నవంబర్ 15(ప్రజా జ్యోతి)** జూబ్లీహిల్స్ విజయము ప్రజల విజయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలకు ఉన్న నమ్మకమే జూబ్లీహిల్స్ నవీన్ యాదవ్ ను గెలిపించారు ఐ ఎన్ టి యుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ జగద్గిరి గుట్ట మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకురాలు గూడవరమ్మ కార్యాలయం వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు జూబ్లీహిల్స్ నవీన్ యాదవ్ గెలుపు ప్రజా గెలుపు అని సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ఐ ఎన్ టి సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రజలను పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ప్రజల కోసం అనేకమైన సంక్షేమ పథకాలు అందించి నిరుపేదల అండగా నిలబడ్డాడని రేవంత్ రెడ్డి పై విశ్వాసంతో జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవు ఘనంగా గెలిపించారు ఇది ప్రజల విజయమని రేవంత్ రెడ్డి పాలన ప్రజా పాలన ఇందిరమ్మ పాలనని అన్నారు జూబ్లీహిల్స్ ప్రజలకు



ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మూడవ వరమ్మ కాంగ్రెస్ నాయకులు యాదగిరి మహిళా కాంగ్రెస్ నాయకులు మంగా సులోచన జయమ్మ భాగ్యలక్ష్మి కళావతి తదితరులు పాల్గొని సంబరాలు జరుపుకున్నారు జగదిరిగుట్ట మాజీ కౌన్సిలర్

## నూతన గృహప్రవేశ శుభకార్యానికి హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

### ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వ్యక్తిగత డ్రైవర్ సురేష్ నూతన గృహప్రవేశం

**నందిగామ, నవంబర్ 15(ప్రజాజ్యోతి):** నందిగామ మండలం మొదల్లగూడ గ్రామంలో కొందపల్లి అమృత నర్సిమల నూతన గృహప్రవేశ శుభకార్యానికి హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. తన వ్యక్తిగత డ్రైవర్ సురేష్ కు మరియు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మామిడిపల్లి మాజీ ఎంపిటిసి కాట్న రవీందర్, నాయకులు రమేష్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## నగరంలో ఆధునిక షోరూమ్‌ను ప్రారంభించిన డొమెస్టిక్ గ్లాస్



**హైదరాబాద్, నవంబర్ 15 (ప్రజా జ్యోతి) :** ప్రముఖ డొమెస్టిక్ గ్లాస్ కంపెనీ నగరంలో తమ అత్యాధునిక షోరూమ్‌ను ప్రారంభించినట్లు కంపెనీ డైరెక్టర్స్ అబ్దే అలీ, ముస్తఫా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ నివాస, వాణిజ్య, హాస్పిటాలిటీ రంగాలకు అంతర్జాతీయ స్థాయి గ్లాస్ పరిష్కారాలు అందించాలనే వారి లక్ష్యాన్ని బలోపేతం చేసిందన్నారు. ప్రముఖ సీనియర్ ఆర్కిటెక్ట్‌లు సునీల్ పిల్లై, మధు కాబ్రా, డొమెస్టిక్ గ్లాస్ మార్కెటింగ్ హెడ్ శ్రీహిత రెడ్డితో పాటు కంపెనీ సభ్యులు, సన్నిహితులు కుటుంబాలతో సహా ఈ వేడుకకు హాజరైనట్లు తెలిపారు. షోరూమ్‌లో అతిథులకు ఫాసాడ్లు, స్లైడింగ్ డోర్లు, పార్టిషన్లు, రైలింగ్ సిస్టమ్‌లు వంటి అధునాతన ఇన్‌స్టాలేషన్‌లను ప్రదర్శించినట్లు తెలిపారు. గ్లోబల్ భాగస్వామ్య సంస్థలైన టెక్నల్, టెక్నోరైల్, కాన్వాస్ ఉత్పత్తులను కూడా ప్రదర్శించామని తెలిపారు. ఈ సందర్భంగా వినియోగదారులకు వివిధ సిస్టమ్‌లు, వాటి సామర్థ్యాలు, ఉపయోగాలపై సమగ్ర అవగాహన కల్పించినట్లు తెలిపారు.

## హెూప్ పౌండేషన్ ఆద్వర్యంలో 158వ వారం అన్నదాన కార్యక్రమం

### - హెూప్ పౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్





**శేరిలింగంపల్లి,నవంబర్ 15(ప్రజాజ్యోతి):** హెూప్ పౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ ఆద్వర్యంలో హుడాకాలనీలోని హెూప్ పౌండేషన్ కార్యాలయములో ప్రతి శనివారం అన్నప్రసాదం పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది. హెూప్ పౌండేషన్ ఆద్వర్యంలో ప్రతి శనివారం నిర్వహించే అన్న సమారాధన కార్యక్రమంలో భాగంగా ఈ శనివారంతో 158 వారానికి చేరుకుంది. ఈ సంధర్భంగా సుమారు 3000 మంది పేదప్రజలు పాల్గొని అన్నసమారాధన గావించారు .ప్రతి శనివారం ఇక్కడికి వచ్చి కడుపునింద భోజనం చేస్తున్నామని పలువురు పేద ప్రజలు తెలిపారు. రోజంతా కష్టపడితేగాని పూటగడవదు,కాని ప్రతి వారం ఇక్కడ మాత్రం ఉచితంగా భోజనం లభిస్తుందని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెూప్ పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఎస్ కర్మచారి సంఘ్ సికింద్రాబాద్ శాఖ 1వ వార్షిక సాధారణ సభ ఘనంగా నిర్వహణ.






**బోయిన్ పల్లి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి):** బీఎంఎస్,బీపీఎంఎస్ అనుబంధ సంస్థ అయిన ఎంఈఎస్ కర్మచారి సంఘ్, సి డబ్ల్యూ ఈ (ఆర్మీ), సికింద్రాబాద్ తొలి వార్షిక సాధారణ సమావేశం ఏ జి ఈ బి అండ్ ఆర్ టు కంప్లైంట్ సెల్‌లో శనివారం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ఎంఈఎస్ కర్మచారి సంఘ్ అధ్యక్షులు ఎన్. దత్తాత్రేయ అధ్యక్షత వహించారు. జనరల్ సెక్రటరీ ఎం. శ్రీనివాస్ కుమార్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సంఘ కార్యకలాపాలు, ఉద్యోగుల సంక్షేమం, భవిష్యత్ ఆర్గనైజేషన్ లక్ష్యాలపై సమావేశంలో సమగ్రంగా చర్చ జరిగింది. సభకు ముఖ్య అతిథులుగా నేతలు హాజరయ్యారు:దినేష్ కుమార్ గౌతమ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ, బిపి ఎమ్మెస్ డిపార్ట్ మెంటల్ హెడ్, ఆర్మీ హెడ్‌క్వార్టర్, పఠాన్‌కోట్, కె. పూస్వామి, వైస్ ప్రెసిడెంట్,బి పి ఎం ఎస్ మిరాజ్ అహ్మద్, జాయింట్ సెక్రటరీ, బి పి ఎం ఎస్, పి.వి. సతీష్ కుమార్, జనరల్ సెక్రటరీ, డిజిక్యూఏ ,రాజేష్ కుమార్, హైదరా బాదు జిల్లా కార్యదర్శి, బి ఎం ఎస్ సంఘ బలోపేతం, సభ్యుల సమస్యలు, పరిపాలనలో పారర్శకత, సిబ్బంది అభ్యున్నతి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించబడింది. సమావేశం విజయవంతంగా ముగిసింది.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా వైద్యాధికారి లలితా దేవి
- పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 10 డాక్టర్ పోస్టులు భర్తీ
- నియామక పత్రాలను అందించిన డీఎంహెచ్వో లలితాదేవి



**చేవెళ్ల నవంబర్ 15(ప్రజా జ్యోతి):** ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితాదేవి అన్నారు. నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీగా ఉన్న ఎనమిది మెడికల్ ఆఫీసర్ పోస్టులను వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా భర్తీ చేశారు. జిల్లా వైద్యాధికారి లలితాదేవి అభ్యర్థులకు శనివారం నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొత్తగా విధుల్లోకి చేరిన వైద్యులు సేవా భావంతో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ప్రతి రోజు విధులకు విధిగా హాజరు కావాలని తెలిపారు. అంకిత భావంతో పనిచేసి యుపీహెచ్సీలకు మంచి పేరు తీసుకు రావాలని, సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అడ్మినిస్ట్రేషన్ అధికారి మహమ్మద్ శఫియోద్దీన్, సూపరిండెంట్ ఈశ్వర్, డీపీవో ఎన్హెచ్ఎం అక్రమ్, మాస్ మీడియా అధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# టూరిజం ఎకానమీ నిర్మాణం పై దేశంలో తొలిసారిగా నిర్వహించిన జాతీయ సదస్సు

-హైదరాబాద్‌ను ఇండియాస్ వీకెండ్ క్యాపిటల్"గా ఆవిష్కరించే లక్ష్యంతో స్థానిక టూరిజం ఎకోసిస్టమ్ బలోపేతంపై ప్రత్యేక దృష్టి
- ఈరోజుల్లో టూరిజం హాబీ కాదు జీవనశైలి: జయేశ్ రంజన్





**శేరిలింగంపల్లి,నవంబర్ 15 (ప్రజాజ్యోతి):** ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణా చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ యొక్క టూరిజం కమిటీ ఆధ్వర్యంలలో,తెలంగాణా ప్రభుత్వ టూరిజం శాఖ, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ ఇన్‌క్రెడిబుల్ ఇండియా,రామోజీ ఫిల్మ్ సిటీ, ప్రగతి రిసార్ట్స్ మరియు సమ్మర్ గ్రీన్ రిసార్ట్స్‌తో కలిసి బిల్డింగ్ ది వీకెండ్ టూరిజం ఎకానమీ అనే దేశంలోని తొలి ప్రత్యేక సదస్సు గచ్చిబౌలిలోని ఎన్ని టి.హెచ్.ఎం క్యాంపస్‌లో నిర్వహించారు. రిసార్ట్స్,గెటవే డెస్టినేషన్ యజమానులు,టూరిజం%–%హాస్పిటాలిటీ నిపుణులు, అకాడెమిషియన్స్, విద్యార్థులు పాల్గొన్న ఈ ప్రత్యేక సదస్సును తెలంగాణా టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి వల్లూరు కాంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎఫ్ టి సి సి ఐ అధ్యక్షుడు ఆర్. రవికుమార్,సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కె.కె.మహేశ్వరి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గరిమెళ్ల, ప్రగతి గ్రూప్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డా. జి.బి.కె. రావు, రామోజీ ఫిల్మ్ సిటీ వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఏ.వి.రావు,సమ్మర్ గ్రీన్ రిసార్ట్స్ డైరెక్టర్ శ్రీ సంజయ్ అగర్వాల్, టూరిజం కమిటీ చైర్మన్ శ్రీ ప్రకాష్ అమ్మనాబోలు, కో%–%చైర్మన్ శ్రీ డి. రామచంద్రం,ఎఫ్ టి సి సి ఐ డైరెక్టర్ సాంగీత పాల్గొన్నారు.

# ఉత్తమ డాక్టర్లుగా ఎదగాలి

- ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి
- పట్నం మహేందర్ రెడ్డి జనరల్ హాస్పిటల్ వైద్య కళాశాలలో ఘనంగా ఓరియంటేషన్ కార్యక్రమం





**చేవెళ్ల నవంబర్ 15(ప్రజా జ్యోతి):** వైద్య విద్యార్థులు భవిష్యత్తులో ఉత్తమ డాక్టర్లుగా ఎదిగి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ వైద్య కళాశాల చైర్మన్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని పట్నం మహేందర్రెడ్డి జనరల్ ఆసుపత్రి వైద్య కళాశాలలో నూతన వైద్య విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి వైద్య కళాశాల చైర్మన్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... వైద్య విద్యార్థులు భవిష్యత్తులో ఉత్తమ డాక్టర్లుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. వైద్యులు దేవునితో సమానమని వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని అన్నారు. పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కాలేజీని దేశంలోనే అత్యుత్తమ మెడికల్ కాలేజీ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి ప్రజల మన్ననలు పొందాలన్నారు. కళాశాలలో ఆధునిక వైద్య పరికరాలు మెరుగైన బోధన, ప్రయోగశాలలో ఉన్నాయన్నారు. అలాగే కార్యక్రమంలో ప్రతిభవంతులైన వైద్య విద్యార్థులకు నగదు బహుమతులు మెడికల్ కౌన్సిలింగ్ నుండి బంగారు పతకం అందుకున్న శివాని గౌడ్ కు లక్ష రూపాయలు, సునీల్ 75 వేలు, అజ్మీన్ 50 వేలు మసైభా 25 వేల చెక్కులను అందించి వారిని అభినందించారు. రాబోయే రోజుల్లో ఉత్తమ డాక్టర్లు ఎదిగి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ వరదా రెడ్డి, సూపర్డెంటెడ్ రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ జోయారాణీ, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ గౌరి, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరరావు, జిఎం నాగేష్ ఎంజీఎం రవివర్మ, మాణిక్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పనకు కృషి

-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
నార్సింగిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల 20 లక్షల నిధులతో అభివృద్ధి
అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, నవంబర్ 15 (ప్రజా జ్యోతి)** గురుకుల పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రామచంద్ర నగర్ నియోజకవర్గం నార్సింగిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 20 లక్షల నిధులతో విద్యార్థుల కొరకు నిర్మించిన టాయిలెట్స్, వాటర్ ట్యాంక్ ని శనివారం నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చాక విద్య కు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతోపాటు వారికి, స్కూల్ యూనిఫార్మ్స్, పాఠ్యపుస్తకాలు, సబ్బులు, నూనె, అలాంటివి విద్యార్థులకు సరిపడా అందించడం జరుగుతుందన్నారు ఎప్పటికప్పుడు గురుకుల పాఠశాలలో తనిఖీలు నిర్వహిస్తూ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నాణ్యమైన పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. మంచిగా చదువుకొని ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల న్యూస్ గ్రూప్ చేయూత

### - చిన్నారులకు రూ 4 లక్షల ఆర్థిక సాయం అందించిన గ్రూప్ సభ్యులు



**చేవెళ్ల నవంబర్ 15(ప్రజా జ్యోతి):** ఆపదలో ఆపన్న హస్తంగా చేవెళ్ల న్యూస్ గ్రూప్ వేదిక అయింది. ఎవరికి ఏ ఆపద వచ్చినా వారు ఏ ప్రాంతం వారైనా గ్రూప్ సభ్యుల సహకారంతో అందరినీ సమన్వయం చేస్తూ అండగా చేవెళ్ల న్యూస్ గ్రూప్ ముందుకు సాగుతుంది. ఇటీవల చేవెళ్ల మిర్జాగూడ బస్సు ప్రమాద ఘటనలో 19 మంది మరణించిన విషయం తెలిసింది. అందులో వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన బంధప్ప లక్ష్మీ దంపతులు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుమార్తెలు భవాని శివలీల లు అనాథలుగా మారారు. చిన్నారులకు చేయితను అందించాలని ఉద్దేశంతో చేవెళ్ల న్యూస్ వేదిక చర్చ మొదలు పెట్టడంతో చాలామంది చిన్నారుల పరిస్థితులను చలించి తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించారు. న్యూస్ వేదిక గ్రూప్ ద్వారా పరిస్థితిని తెలుసుకున్న బిఆర్ఎస్ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి చిన్నారులకు రెండు లక్షల రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించారు. అంతకుముందు గొల్లపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లోంక శ్రీనివాస్ గౌడ్ లక్ష రూపాయలు, విగ్నేష్ గౌడ్ 20 వేలు క్వింటబియ్యం నిత్యవసర సరుకులను అందించారు. చాలామంది గూగుల్ పే ఫోన్ పే ద్వారా చిన్నారులకు తమకు తోచిన సహాయ సహకారాలను అందించారు. పట్లోళ్ల కార్తీక్ రెడ్డి చేవెళ్ల గ్రూపు సభ్యులకు చిన్నారులకు చేయూతగా 2 లక్షల రూపాయల చెక్కును శుక్రవారం అందజేశారు. శనివారం చిన్నారుల సొంత గ్రామమైన హాజీపూర్ కు వెళ్లి చేవెళ్ల న్యూస్ గ్రూప్ ద్వారా వచ్చిన మొత్తం 4 లక్షల రెండు వేల ఒక వంద రూపాయలు చిన్నారులకు చేవెళ్ల గ్రూపు సభ్యులు ఎలక్ట్రాన్ మీడియా సభ్యులు అందించారు. అలాగే చిన్నారుల భవిష్యత్తు కొరకు మరింత మంది ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు రాఘవేందర్ మహేష్ శ్రీనివాస్ శ్రావణ్ పూర్ణచందర్ రాజు హాజీపూర్ గ్రామ మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు భవిష్యత్తుకు అవరోధాలు

### తహసిల్దార్ అయ్యప్ప
### చట్ట విరుద్ధమైన బాల్యవివాహాలను నియంత్రిద్దాం సిడిపిఓ వినీతాదేవి
### బాల్యవివాహాల నియంత్రణకు సామూహిక ప్రతిజ్ఞ




**యాచారం, నవంబర్ 15 (ప్రజాజ్యోతి):** 18 ఏళ్లు దాటకుండానే వివాహాలు చేయవద్దని చట్టాలను అతిక్రమించి బాల్య వివాహాలు చేసిన, ప్రోత్సహించిన చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు తహసిల్దార్ అయ్యప్ప, సిడిపిఓ వినితాదేవి చెప్పారు. ఇబ్రహీంపట్నం ఐసిడిఎస్ ప్రాజెక్టు సౌజన్యంతో శనివారం తహసిల్దార్ అయ్యప్ప ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో బాల్య వివాహాల నియంత్రణపై ఆయా శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడారు. 18 ఏళ్ల లోపు బాల బాలికలపై లైంగిక నేరాల నియంత్రణకు చట్టం రూపొందించబడిందని చెప్పారు. 18 ఏళ్లు నిండనిదే వివాహాలు చేయొద్దని చెప్పారు. బాలికలను రక్షిద్దాం, బాలికలను చదివిద్దాం అన్న నినాదానికి అనుగుణంగా బాలికల విద్యకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. బాల్య వివాహాలకు పూనుకుంటే చట్టరీత్యా రెండేళ్లు జైలు శిక్ష, రూ. లక్ష జరిమానా విధించనున్నట్లు చెప్పారు. అందుకోసమే బాల్యవివాహాలు చట్ట విరుద్ధమైనవని, పిల్లల భవిష్యత్తుకు అవరోధంగా నిలుస్తాయన్నారు. అనంతరం సిడిపిఓ వినితాదేవి మాట్లాడారు. ముందస్తు వివాహాలతో బాలికలు బడి మానివేయడం, ప్రసవ సమయంలో తరచూ ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. లైంగిక, గృహ హింసకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. బాల్య వివాహాలు చేసిన తల్లిదండ్రులు, సంరక్షకులు, హాజరైన వ్యక్తులు, పూజారులు, పెళ్లి చేసే మండప యజమానులు, అందరూ చట్టం ప్రకారం శిక్షకు అర్హులు అన్నారు. రానున్న రోజుల్లో ఎక్కడ ఎలాంటి బాల్యవివాహాలు జరగకుండా అన్ని శాఖల అధికారులు తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు. అనంతరం వారంతా కలసి "బాలికలు సమాజానికి మణిహారం, బాలికలకు రక్షణ కల్పిద్దాం". అంటూ సామూహిక ప్రతిజ్ఞ నిర్వహించారు. సమావేశంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్ లో ఘనంగా ఏవీఎస్ హాస్పిటల్స్ ప్రారంభోత్సవం

### నాణ్యతతో కూడిన కార్పొరేట్ వైద్య సేవలు అందరికీ అందుబాటులో ఉండేలా ఏర్పాటు



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్15(ప్రజాజ్యోతి)** నాగార్జున సాగర్ జాతీయ రహదారి తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ లో శనివారం ఏవీఎస్ హాస్పిటల్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి విచ్చేసి ఏవీఎస్ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ అభిలాష్ రెడ్డి,డాక్టర్ వంశీధర్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాసులు బొడ్ల,డాక్టర్ అగ్గిడి శ్రీశైలం,మల్లారెడ్డి,జగదీశ్వర్ రెడ్డి లతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి సాగర్ జాతీయ రహదారికి ప్రక్కన ఇబ్రహీం పట్నం నియోజకవర్గం పరిసర ప్రాంతాల ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండేలా ఏవీఎస్ హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయ ంమన్నారు. అనుభవ జ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో హాస్పిటల్ కు వచ్చే రోగులకు అందరికీ అందుబ ాటు ధరల్లో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ అందరి మన్ననలు పొందాలని ఆయన ఆకాంక్షించారు.అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ,దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్,నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నాయక్,మహేశ్వరం నియోజకవర్గం నాయకులు కె ఎల్ ఆర్,అందెల శ్రీరాములు యాదవ్,పట్నం సునీత మహేందర్ రెడ్డి,మల్ రెడ్డి రామ్ రెడ్డి,ము ద్దగౌని రామ్మోహన్ గౌడ్,టిపిసిసి నాయకులు కొత్త కుర్మా శివకుమార్, తుర్కయ ంజాల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కొత్త కురుమ మంగమ్మ,మాజీ కౌన్సిలర్ ధనరాజ్ గౌడ్, లచ్చిరెడ్డి,బొక్క నరసింహారెడ్డి,ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి,నోముల దయానంద్ గౌడ్,గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,తుర్కయంజాల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హాస్పటల్ నిర్వాహకులు ప్రారంభోత్స వానికి విచ్చేసిన ఎమ్మెల్యేలు,ముఖ్య అతిథులను,ఆత్మీయులను సాధారంగా ఆహ్వానం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఏవీఎస్ హాస్పిటల్ నిర్వాహకులు మాట్లాడుతూ నాణ్యతో కూడిన కార్పొరేట్ వైద్య సేవలు అందరికీ అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేశామన్నారు.అనారోగ్యంతో తమ హాస్పటల్ కి వచ్చిన పేషెంట్స్ పూర్తి ఆరోగ్యంతో చిరునవ్వుతో తిరిగి వారి ఇంట ికి చేరుకునేలా మెరుగైన వైద్యం అందించడమే తమ లక్ష్యం అన్నారు.హాస్పిటల్ ప్రారంభోత్సవానికి విచ్చేసినప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజే ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని నిర్వాహకులు అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,హాస్పటల్ వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మాలిక్ కియా సర్వీస్ సెంటర్, కియా క్లావీస్ ఈ వి వాహనాన్ని ప్రారంభించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, నవంబర్ 15 (ప్రజా జ్యోతి) :** మాలిక్ కియా సర్వీస్ సెంటర్ నిర్వాహకుల ఆహ్వానం మేరకు టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాలిక్ కియా సర్వీస్ సెంటర్, కియా క్లావీస్ ఈ వి వాహనాన్ని శనివారం ప్రారంభించారు. అనంతరం మాలిక్ కియా సర్వీస్ సెంటర్ నిర్వాహకులు బండి రమేష్ కు శాలువాద సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, కరణ్ మాలిక్ డైరెక్టర్, శివ చౌదరి, హేమన్, యాకుబ్ రెడ్డి, మహేష్ బాబు, శ్రీవాని, రాజు రెడ్డి , సుదర్శన్ ,రమణ, వరుణ్ పాల్గొన్నారు.

## దిల్ కుష్ నగర్ బస్తీ కీ ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించాలి

### - ఆర్టీసీ డిప్యూటీ రివినల్ మేనేజర్ అపర్ణ కళ్యాణి కీ వినతిపత్రం ఇచ్చిన సీపీఎం పార్టీ



**కూకట్ పల్లి, నవంబర్ 15 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ దిల్ కుష్ నగర్ బస్తీకి గతంలో 18 సంవత్సరాలు ఆర్టీసీ బస్సు నడిచింది. ఈ మధ్యకాలంలో నూతన సీసీ రోడ్ల పనుల సందర్భంగా బస్సు ఆగిపోయిందని, తిరిగి మరల బస్సును ప్రారంభించాలని ఆర్టీసీ డిప్యూటీ రివినల్ మేనేజర్ అపర్ణ కళ్యాణి కీ సిపిఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ మాట్లాడుతూ తిరిగి బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఎం పార్టీ బాలానగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎన్నో దపాలుగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్న డిపో మేనేజర్ కి వినతి పత్రాలు ఇచ్చిన బస్సు సౌకర్యం కల్పించడంలో డిపో మేనేజర్లు సానుకూలంగా లేకపోవడం ప్రజల సమస్యలను పట్టించుకోనట్టే భావిస్తున్నామని అన్నారు. కూకట్ పల్లి డిప్యూటీ రెవినాల్ మేనేజర్ అపర్ణ కళ్యాణి వినతిపత్రం ఇచ్చి దిల్కుష్ నగర్ కి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. దిల్ కుష్ నగర్ బస్తికి బస్సు సౌకర్యం వచ్చేవరకు సిపిఎం పార్టీ ప్రజల పక్షాన పోరాటాల నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ బాలనగర్ మండల కమిటీ సభ్యురాలు ఏ.విజయ, నవ్య, సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి లో నేడు కార్తీక మాస వనభోజనాలు

### మున్నూరు కాపు, కాపు, బలిజ లు కుటుంబ సమేతంగా హాజరై విజయవంతం చేయాలి



**కూకట్ పల్లి, నవంబర్ 15 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో గల కెపిహెచ్బి కాలనీ సిక్స్ ప్లేస్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నేడు కార్తీక మాస వనభోజనాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్తీకమాస వనభోజనాలకు కేంద్రమంత్రి బండి సంజయ్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని, ఉదయం ఎనిమిది గంటలకు టిఫిన్ తో ప్రారంభం కానుంది అని తెలిపారు. కాపు సోదరులందరూ సకుటుంబ సపరివారంగా పాల్గొని కాపుల ఐక్యతను చాటి చెప్పాలని కోరారు.

# లబ్ధిదారులు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

**- ఎంపీడీవో రాధా రాణి**

**- తుది దశకు చేరిన పలు ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన**



**యాచారం, నవంబర్ 15 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ నిబంధనల మేరకు, అధికారుల ఆదేశానుసారము ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తప్పకుండా ఇంకుడు గుంతల్ని నిర్మించుకోవాలని ఎంపీడీవో రాధా రాణి అన్నారు. మండల పరిధిలోని మాల్ లో శనివారం పలువురు లబ్ధిదారుల చివరి దశకు చేరుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను, నిర్మాణానికి సిద్ధంగా ఉన్న ఇంకుడు గుంతల్ని ఎంపీడీవో పరిశీలించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఇంకుడు గుంతల నిర్మాణానికి నిధులు మంజూరు అవుతాయని చెప్పారు. ఇంకుడు గుంతలు నిర్మించకపోతే బిల్లు మంజూరిలో జాప్యం జరిగే అవకాశం ఉందన్నారు. ఇంతవరకు ముందుగా మంజూరైన లబ్ధిదారులంతా నిర్మాణాలను పూర్తిచేస్తే గ్రామాల్లోని అర్హులైన మరింత మందికి ఇళ్ళు మంజూరయ్యే అవకాశం ఉందని చెప్పారు. సత్వర ఇండ్ల నిర్మాణాలకు లబ్ధిదారులంతా వేగవంతంగా ముందడుగు వేయాల్సి ఉందన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఎల్లవేళల అండగా ఉంటుంది

**- 50,000 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిదిని అందజేసిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**



**కూకట్ పల్లి, నవంబర్ 15 (ప్రజా జ్యోతి) :** నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం లోని ఫతేనగర్ డివిజన్ కి చెందిన1) బొడ్డల మను, బేబీ వరుణ్ 50,000/-రూపాయల చెక్కు మంజూరైనది. కూకట్ పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ రూ.50,000/- రూపాయలు మంజురు అయినవి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా శనివారం కూకట్ పల్లి నియోజకవర్గం హేమ దుర్గ భవన్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, తూము సంతోష్, తోటరాజు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుడు రాకేష్ ను పరామర్శించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 15 (ప్రజాజ్యోతి)** ఇటీవల అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందిన అనంతరం ఇంటికి చేరుకున్న బీఆర్ఎస్ పార్టీ నాయకుడు రాకేష్ ను వారి నివాసంలో శనివారం కలుసుకొని పరామర్శించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి,ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని పూర్తిగా కోలుకునే వరకు తగు విశ్రాంతి తీసుకోవాలని రాకేష్ కు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు కుశాల్, మధుసాగర్, ఆనంద్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవ తప్పిదాల వల్లే రోడ్డు ప్రమాదాలు



**కూకట్‌పల్లి, నవంబర్ 15 (ప్రజా జ్యోతి) :** రోడ్డు ట్రాఫిక్ ప్రమాదం వల్ల ప్రాణాలు కోల్పోయిన, గాయపడిన, ప్రభావితమైన వారిని గుర్తుంచుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా ప్రతి నవంబర్ మూడవ ఆదివారం, వరల్డ్ డే ఆఫ్ రిమెంబర్స్ ఫర్ రోడ్డు ట్రాఫిక్ విక్టిమ్స్, జరుపుకుంటాము. ఇంటర్ కాంటినెంటల్ రోడ్ సేఫ్టీ ప్రోబ్ కాన్ఫిడరేషన్ సంస్థ ఆధ్వర్యంలో వరల్డ్ డే ఆఫ్ రిమెంబర్స్ ఫర్ రోడ్డు ట్రాఫిక్ విక్టిమ్స్ 2025, కార్యక్రమాన్ని కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్ 7వ ఫేస్ గీతాంజలి మోడల్ హై స్కూల్ సహకారంతో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గీతాంజలి మోడల్ హై స్కూల్ విద్యార్థులచే వాకథాన్ కార్యక్రమం నిర్వహించబడినది. పాఠశాల ఆవరణ వద్ద క్యాండిల్లు వెలిగించి, రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలు శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ప్రపంచవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుండడం బాధాకరమని, రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదాల వల్లే జరుగుతాయని, అలాగే ఈ మధ్యకాలంలో బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబానికి ఇంటర్ కాంటినెంటల్ రోడ్ సేఫ్టీ ప్రోబ్ కాన్ఫిడరేషన్ సంస్థ సీఈవో సముద్రాల కిరణ్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు తెలిపారు. ఈ సందర్భంగా సముద్రాల కిరణ్ మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతి సంవత్సరము 1.35 మిలియన్ల మనుషులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందుతున్నారని అలాగే సగటున ప్రతిరోజు 3700 మంది ప్రపంచవ్యాప్తంగా ఏదో ఒక మూలన రోడ్డు ప్రమాదంలో మరణిస్తు న్నారని పేర్కొన్నారు. ప్రపంచ స్థాయిలో భారత దేశము టాప్ టెన్ లో ఉండటం చాలా బాధాకరమని ఆయన తెలిపారు. ప్రతి గంటకు 53 ప్రమాదాలు నాలుగు నిమిషాలకు ఒక మనిషి రోడ్డు ప్రమాదంలో చనిపోతున్నారని, ప్రతిరోజు 377 మంది రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఆందోళనకర పరిణామంగా అభిప్రాయపడ్డారు. రవాణా పరిశోధన, గాయం నివారణ పరిశోధన కేంద్రంబీ ఐ ఐ టి ఢిల్లీబీ మోర్త్‌బీ నిర్వహించిన భారత గణాంకాల ప్రకారం 2023లో 5 లక్షలకు పైగా ప్రమాదాలు జరిగాయి. 1,50,000 మంది మరణించారు, దాదాపు సగం మంది భారతీయ రహదారులపై ప్రజలు గాయపడ్డారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రజలు చనిపోయినా, బలంగా గాయపడిన, సమయం ముందు వారి జీవితాలు ముగ ుస్తాయి. ఈ సంఘటన ప్రపంచానికి కలిగే నష్టం కేవలం వ్యక్తులే కాదుగా, వారి భవిష్యత్తు కూడా పోతుంది, వారి ఆలోచనలు, సంఘానికి వారు అందించబోయే భవిష్యత్తు ప్రభావం కూడా కోల్పోతాం. వారు కోల్పోయిన ప్రతిభావంతులు అవుతారు. కోల్పోయిన ప్రతిభ మన వేదిక యొక్క ఆత్మ అవుతుంది. 2020 సంవత్సరం కరోనా విపత్తి సమయంలో కూడా దాదాపు 3,54,796 రోడ్డు ప్రమాదాలు జరిగాయన్నారు. అందులో 1,33,201 మంది మృతి చెందారు. 3,54,201 ఇంత మంది తఘత్రులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గీతాంజలి పాఠశాల ప్రిన్సిపాల్ కొల్లూరి రవిబాబు మాట్లాడుతూ“రహదారి భద్రతలో శాశ్వత మార్పును నడిపించే ఇంజన్ విద్యార్థులు, యువత మనస్సులు జ్ఞానంతో సాధికారత పొందినప్పుడు, వారు తమ ఇళ్లు, పాఠశాలలు, పరిసరాల్లో సురక్షితమైన వీధులకు అంబాసిడర్‌లు అవుతారు. చిన్నపాటి పొరపాటుతో యావత్ కుటుంబము చెల్లాచెదురైపోతుందని, నిదానమే ప్రధానమని ఆయన అన్నారు .కూకట్‌పల్లి, హౌసింగ్ బోర్డ్ 7వ ఫేస్, నివసితుడు, అనిల్ మాట్లాడుతూ “విషాదానికి వ్యతిరేకంగా అవగాహన అనేది మొదటి కవచం. స్థిరమైన సీట్ బెల్ట్, హెల్మెట్ వాడకం, హుందాగా డ్రైవింగ్ చేయడం, వేగ పరిమితులను ఖచ్చితంగా పాటించడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా, మనల్ని మనం మాత్రమే కాకుండా రహదారిని పంచుకునే ప్రతి వ్యక్తిని రక్షించుకుంటామని దాని ద్వారా మన రహదారులను, వీధులను అందరికీ సురక్షితంగా మార్చగలుగుతామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి మోడల్ హై స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, కాలనీవాసులు వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, మస్తాన్, నాలి వెంకటేశ్వరరావు, పాల్గొనడం జరిగింది.

# మహేశ్వరం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన మహేశ్వరం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



**మహేశ్వరం, నవంబర్ 15,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గంలో ఈరోజు విస్తృతంగా కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పర్యటించారు.తొలుత ఉదయమే కార్యాలయానికి చేరుకున్న కిచ్చెన్న ప్రజాసమస్యలు, పార్టీ సంస్థగత ఎన్నికలు, జూబ్లీహిల్స్ విజయంపై హస్తం నేతలతో చర్చించారు. నవీన్ యాదవ్ గెలుపు కోసం కృషి చేసిన నాయకులను అభినందించారు.అనంతరం మహేశ్వరం మండలం ఎన్ డి తండాలో గ్రామ పంచాయతీ బిల్డింగ్ కు భూమి పూజ చేశారు. అమీర్ పేటలో కొలువై ఉన్న విశిష్ట దేవాలయం శ్రీ వేంకటేశ్వర స్వామి 17వ బ్రహ్మోత్సవాల్లో పాల్గొని దేవాధీదేవుడికి పూజలు చేశారు. ఇమామ్ గూడ ఫంక్షన్ హాల్ లో జరిగిన పార్టీ కార్యకర్త వివాహానికి హాజరయ్యారు.సాగర్ హైవే రాగన్నగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏ వి ఎస్ హాస్పటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.గుర్రంగూడలో కాంగ్రెస్ సీనియర్ నేత గుర్రం లక్ష్మారెడ్డి గుండెపోటుతో మరణించటంతో నివాళి అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తర్వాత అన్ని కార్యక్రమాలను రద్దు చేసుకుని కార్యాలయానికి చేరుకుని త్వరలో జరగనున్న సర్పంచ్ ఎన్నికలపై నేతలతో సుధీర్ఘంగా చర్చించారు.

# మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందాలి

**- టిపిసిసి కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్**



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 15 (ప్రజాజ్యోతి)** హాస్పటల్ కు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందరికీ అందుబాటు ధరల్లో అందిస్తూ అందరి మన్ననలు అందుకోవాలని టిపిసిసి కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్ అన్నారు.శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని రాగన్నగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏవీఎస్ హాస్పిటల్ కు తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ కౌన్సిలర్ కొత్త కుర్మ మంగమ్మతో కలసి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు హాస్పటల్ నిర్వాహకులు డాక్టర్ అభిలాష్ రెడ్డి, డాక్టరు వంశీధర్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాసులు బొడ్ల, డాక్టర్ అగ్గిడి శ్రీశైలం, మల్లారెడ్డి, జగదీశ్వర్ రెడ్డిలను ఆయన అభినందించారు.అత్యవసర పరిస్థితుల్లో త్వరగా ఆసుపత్రికి చేరుకొని వైద్య సేవలు అందుకునేలా అందరికీ అందుబాటు ధరల్లో ఇక్కడ ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు.ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆస్పటల్ నిర్వాహకులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు.

# ఘనంగా దొడ్డి కొమరయ్య 101 జయంతి వేడుకలు

## -నిర్వహించిన దొడ్డి కొమరయ్య వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ దొడ్డి నరహరి

**హైదరాబాద్, నవంబర్ 15 (ప్రజా జ్యోతి) :** ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు దొడ్డి కొమురయ్య 101వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు దొడ్డి కొమురయ్య వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ దొడ్డి నరహరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ నుంచి తరలి వెళ్లి సిద్దిపేట జిల్లా చేర్యాలలో గల దొడ్డి కొమురయ్య సమాధి వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుడు, తన తండ్రి రెడ్డి కొమురయ్య సేవలను గుర్తు చేసుకున్నారు. దేశభక్తుడైన కొమురయ్య కుమారుడిని అయినందుకు ఎంతో గర్వంగా ఉందని అన్నారు. దొడ్డి కొమురయ్య వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్



కె.ఏడుకొండలు మాట్లాడుతూ స్వాతంత్రం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు దొడ్డి కొమరయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కిరణ్ పోతురాజు, తట్టి ఆంజనేయులు, బి.శివరాజ్ గౌడ్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ షీ టీమ్స్ ప్రత్యేక డ్రైవ్

**శేరిలింగంపల్లి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ఐదుగురు ట్రాన్స్‌జెండర్లు, 22 మంది సెక్స్ వర్కర్లను అదుపులోకి తీసుకున్నారు.3 పిటా కేసుల్లో 04 బాధితులను రక్షించగా, 08 మంది నిందితులను అరెస్టు చేశారు.సైబరాబాద్ షీ టీమ్స్ ఈ వారంలో మొత్తం140 డీకాయ్ ఆపరేషన్లు నిర్వహించాయి.పబ్లిక్ ప్రదేశాల్లో మహిళలతో అసభ్యంగా ప్రవర్తించిన 87 మందిని ప్రత్యక్షంగా అదుపులోకి తీసుకున్నారు.వీరిలో 82 కేసులు పేట్టీ కేసులు బుక్ చేశారు. మిగిలిన వారిని కౌన్సెలింగ్ ఇచ్చారు.అలాగే మహిళా బాధితుల నుంచి వివిధ మార్గాల ద్వారా వచ్చిన 14 ఫిర్యాదులను షీ టీమ్స్ స్వీకరించాయి.ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్స్ /సి డి ఈ డబ్ల్యూ సెంటర్స్ ద్వారా భార్యాభర్తల మధ్య కుటుంబ వివాదాల్లో 28 కుటుంబాలను మళ్లీ కలపడానికి కృషి చేశారు. అలాగే అవగాహన కార్యక్రమాల్లో భాగంగా,యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, షీ టీమ్స్ సైబరాబాద్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాయి. 304 మంది ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.వీరికి మానవ అక్రమ రవాణా (హ్యూమన్,



చైల్డ్ (ట్రాఫికింగ్),ఈవ్ టీజింగ్, సామాజిక మాధ్యమాల్లో వేధింపులు,బాల్య వివాహాలు, బాలల హక్కులు, బాల కార్మికత్వం, స్టాకింగ్, సైబర్ బుల్లీయింగ్, సైబర్ మోసాలు మొదలైన అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే మహిళల హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098,డయల్ 100 ప్రాముఖ్యత, క్రైమ్స్ 1930 మొదలైన వాటి గురించి వివరించారు.

# టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ రద్దు

## డిసెంబర్ లో రాష్ట్ర మహాసభలు

## - రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు




**కుత్బుల్లాపూర్ నవంబర్ 15(ప్రజా జ్యోతి)** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) తృతీయ మహాసభలు డిసెంబర్ లో జరపాలని ఫెడరేషన్ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం నిర్ణయించింది. కాలపరిమితి ముగిసినందున ఫెడరేషన్ రాష్ట్ర కమిటీని పూర్తిగా రద్దు చేస్తూ తీర్మానించింది. రాష్ట్ర మహాసభల నిర్వహణకు కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు చేస్తూ సమావేశం తీర్మానించింది. శనివారం హైదరాబాద్ లో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అన్ని జిల్లాల నుంచి రాష్ట్ర ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ సభ్యులు, జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు, రాష్ట్ర కౌన్సిల్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య ను సంఘం నుంచి శాశ్వతంగా తొలగిస్తూ ఇటీవల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వ్యవస్థాపక సభ్యుల సమావేశం తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. అదేవిధంగా 2025-27 సంవత్సరాలకు గాను రాష్ట్ర అధ్యక్షుడి నేతృత్వంలో జరిగిన జిల్లాల మహాసభల్లో ఎన్నికైన జిల్లా కమిటీలు యధావిధిగా కొనసాగించాలని సమావేశం తీర్మానించింది. ఇప్పటివరకు మహాసభలు జరగని జిల్లాల్లో ఉన్న అన్ని పాత కమిటీలను రద్దు చేస్తూ తీర్మానించింది. త్వరలో ఆయా జిల్లాల్లో అడ్ హక్ కమిటీలు వేసి జిల్లా మహాసభలు జరపాలని, నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ స్కీం అమలు చేయాలని, జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య,వైద్య సదుపాయం కల్పించాలని, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ స్కీం అమలు చేయాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.బసవ పున్నయ్య తొలగింపుకు రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం ఆమోదంఫెడరేషన్ ను విచ్ఛిన్నం చేసి నవతెలంగాణలో పనిచేస్తున్న జర్నలిస్టులను, రాష్ట్ర నాయకులను, ఫెడరేషన్ సభ్యులను తప్పుదారి పట్టిస్తూ సంఘానికి సంబంధించిన లెక్కలు చెప్పకుండా సంఘం యొక్క కార్యక్రమాలు నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన బసవ పున్నయ్యను తొలగిస్తూ రాష్ట్ర అత్యవసర సమావేశం చేసిన తీర్మానాన్ని ఈ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన సభ్యత్వ రుసుము లెక్కలు చెప్పకుండా, డైరీ, మ్యాగజిన్ ద్వారా ఫెడరేషన్ కు వచ్చిన ఆదాయం లెక్కలు చూపకుండా, జిల్లాల మహాసభలు జరపకుండా అడ్డుకుంటూ, సంఘాన్ని విచ్ఛినం చేసిన అతన్ని ఫెడరేషన్ నుండి శాశ్వతంగా బహిష్కరించడాన్ని సభ్యులందరూ విస్తృతస్థాయి ఏకగ్రీవంగా ఆమోదించారు. బహిష్కరణకు గురైన బసవ పున్నయ్య కు ఇక నుంచి టీడబ్ల్యూజేఎఫ్ కు ఎలాంటి సంబంధం లేదని సమావేశం స్పష్టం చేసింది. ఫెడరేషన్ పేరుతో ఎలాంటి కార్యక్రమాలు, కార్యకలాపాలు నిర్వహించరాదని సమావేశం తీర్మానించింది. ఈ విషయాన్ని జర్నలిస్టులు, ఫెడరేషన్ శ్రేయోభిలాషులు గ్రహించాలని విజ్ఞప్తి చేసింది. టీడబ్ల్యూజేఎఫ్ పేరుతో ఆయన కార్యక్రమాలు చేస్తే... అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకునే బాధ్యతలను రాష్ట్ర కన్వీనింగ్ కమిటీకి అప్పగించింది.రాష్ట్ర మహాసభల కన్వీనింగ్ కమిటీ ఏర్పాటుతెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర తృతీయ మహాసభల నిర్వహణ,ఇతర కార్యక్రమాల నిర్వహణకు ఎనిమిది మందితో రాష్ట్ర కన్వీనింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో కన్వీనర్ గా మామిడి సోమయ్య, కో- కన్వీనర్లుగా పులిపలుపుల ఆనందం,బండి విజయ్ కుమార్,ఎం. యాదగిరి,వల్లాల జగన్,ఆర్.వెంకటేశ్వర్లు, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపురావు,కర్ర అనిల్ రెడ్డి, జి.వెంకటేశ్వర్లు ఉన్నారు. అదేవిధంగా సంఘం జాతీయ వ్యవహారాల కమిటీ కన్వీనర్ గా సీనియర్ జర్నలిస్టు కూసం సారంగపాణి ని సమావేశం నియమించింది.

# పాలిటెక్నిక్ కాలేజీలో సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం



**సికింద్రాబాద్, నవంబర్ 15 (ప్రజా జ్యోతి):** గోపాలపురం ఏసీపీ పర్యవేక్షణలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు సోషల్ మీడియా సురక్షిత వినియోగం, వ్యక్తిగత సమాచారం రక్షణ, ఆన్‌లైన్ మోసాలు ఓటీపీ స్కామ్‌లు లోన్ యాప్ స్కామ్‌లు ఫిషింగ్ లింకులను గుర్తించే పద్ధతులు, బలమైన పాస్‌వర్డ్‌లు మరియు టూ-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ ప్రాముఖ్యత, తెలియని వ్యక్తులకు డేటా పంచుకోవడం వల్ల కలిగే ప్రమాదాలు, బాధ్యతాయుత డిజిటల్ ప్రవర్తన, అలాగే సైబర్ నేరాలపై ఫిర్యాదు చేయడానికి 1930 హెల్ప్‌లైన్, www.cybercrime.gov.in పోర్టల్ వినియోగం పై వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా పాల్గొని సైబర్ ముప్పుల నుండి తమను రక్షించుకునే పద్ధతుల పై పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు విద్యార్థులు తుకారంగేట్ సీఐ కి , పోలీస్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్లోబల్ సమ్మిట్ సంబంధించిన విద్యుత్ పనులను సమీక్షించిన టిజిఎస్పిడిసిఎల్ కమర్షియల్ డైరెక్టర్ చిలుకమర్రి చక్రపాణి



**మహేశ్వరం, నవంబర్ 15,(ప్రజా జ్యోతి)** గ్లోబల్ సమ్మిట్ -2025 విద్యుత్ పనులను టిజిఎస్పిడిసిఎల్ కమర్షియల్ డైరెక్టర్ చిలుకమర్రి చక్రపాణి పరిశీలించారు.ఫోర్త్ సిటీ లో వచ్చే నెల డిసెంబర్ 8 మరియు 9 వ తేదీలలో నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ -2025 సదస్సు కి సంబంధించి విద్యుత్ పనులను టిజిఎస్పిడిసిఎల్ కమర్షియల్ డైరెక్టర్ చిలుకమర్రి చక్రపాణి పరిశీలించారు. 400 కెవి సబ్ స్టేషన్ మహేశ్వరం, 33 కెవి సబ్ స్టేషన్ మీరఖాన్ పేట్ నూతన ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటును పర్యవేక్షించి తగు సూచనలు చేశారని కందుకూరు డివిజనల్ ఇంజనీర్ గోపాలకృష్ణ తెలిపారు. డైరెక్టర్ తో పాటు సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీరామ్ మోహన్, ఏడీఈ శంకర్, ఏ ఈ వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాగాల ఆణిముత్యం రాజేష్ జన్మదిన శుభాకాంక్షలు



**కుత్బుల్లాపూర్ నవంబర్ 15(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో సూరారం కట్టమైసమ్మ దేవాలయంలో రాగాల రాజేష్ జన్మదిన సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాగాల రాజేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నాన్న ,అమ్మ,కుటుంబ సభ్యులు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలని ఉన్నత స్థాయిలో ఎదగాలని కోరారు.

# భవనాన్ని ప్రారంభించిన రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోని బాపునగర్ లో రాగం సుజాత నాగేందర్ యాదవ్ తన సొంత ఖర్చులతో నిర్మించిన హనుమాన్ యూత్ భవనంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన రెండవ అంతస్తు గదిని ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.అనంతరం ఏర్పాటుచేసిన అయ్యప్ప స్వామి పూజలో పాల్గొని ప్రత్యేక పూజ నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ స్వామి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, ప్రభాకర్ స్వామి, రవీందర్, కృష్ణ, శంకర్ రాజ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప కటాక్షం కోసం మహా పాదయాత్ర

**- రాంప్రసాద్ గద స్వామి - దిగ్విజయంగా స్వాముల పాదయాత్ర**



**చేవెళ్ల నవంబర్ 15(ప్రజా జ్యోతి):** శ్రీనివాసులు గురుస్వామి ఆధ్వర్యంలో ప్రారంభమైన పాదయాత్ర తమిళనాడు రాష్ట్రంలో తేనె జిల్లాలో విజయవంతంగా కొనసాగుతుంది. అయ్యప్ప స్వాములకు ఇళయరాజా గెస్ట్ హౌస్ లో రాంప్రసాద్ గద స్వామి గురు స్వాములకు వస్త్రాలను సమర్పించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అలాగే స్వాములకు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ గద స్వామి మాట్లాడుతూ... అయ్యప్ప స్వామి కృపతోని అయ్యప్ప స్వాముల పాదయాత్ర సాగుతుందన్నారు. అయ్యప్ప కటాక్షం కోసమే పాదయాత్ర అని అన్నారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్వాములు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఏమ్మెల్యే కేపీ వివేకానంద, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ నవంబర్ 15(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలోని సత్యగౌరి కన్వెన్షన్ లో కుత్బుల్లాపూర్ ఏమ్మెల్యే కేపీ వివేకానంద్ వ్యక్తిగత సహాయకుడు మల్లేష్ కుమార్తె వివాహ వేడుకల్లో ఏమ్మెల్యే కేపీ వివేకానంద్ గారితో కలిసి వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు... ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం కొంపల్లిలోని చంద్ర రెడ్డి గార్డెన్స్ లో సుచిత్ర బీఆర్ఎస్ నాయకులు సమ్మయ్య నేత కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

# ఘనంగా ప్రారంభమైన విజనరీ అచీవర్స్ అలయన్స్ రెండో సీజన్ అవార్డ్స్



**సోమాజిగూడ,నవంబర్15(ప్రజాజ్యోతి) :** విజనరీ అచీవర్స్ అలయన్స్ (వీఏఏ) సంస్థ, విజనరీ అచీవర్స్ అలయన్స్ అవార్డ్స్ రెండవ సీజన్ను అధికారికంగా ప్రారంభించిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి స్పాన్సర్లు, మీడియా భాగస్వాములు, వీఏఏ ప్రతినిధులు, విశిష్ట అతిథులు సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ ప్రారంభోత్సవం, ఉత్తేజకరమైన నూతన పురస్కారాల సీజన్కు వేదికగా నిలిచింది. ఇది డిసెంబర్ లో జరిగే ఒక ఘనమైన వేడుకతో ముగుస్తుంది. ఈ వేడుకలో వివిధ రంగాలకు చెందిన అత్యుత్తమమైన నాయకులను, నూతన ఆవిష్కర్తలను గౌరవించడం జరుగుతుందని అన్నారు. విజనరీ అచీవర్స్ అలయన్స్ (వీఏఏ) ఈ సీజన్కు సంబంధించిన తమ స్పాన్సర్ల వివరాలను అధికారికంగా ప్రకటించింది. వాసవి గోల్డ్ అండ్ డైమండ్స్ సంస్థ ప్రధాన స్పాన్సర్గా ఈ కార్యక్రమంలో భాగం అవుతోంది. లా కేఫైన్ %-% చైన్ ఆఫ్ కాఫీ షాప్స్ వారు 'పవర్డ్ బై లా కేఫైన్ అనే పేరుతో ఈ కార్యక్రమానికి మద్దతు ఇస్తున్నారు. సీల్వెల్ కార్పొరేషన్ సంస్థ కో స్పాన్సర్గా భాగస్వామ్యం వహిస్తోంది. మూలా సిల్క్స్ మరియు బాలందూర్ సంస్థలు ఈ కార్యక్రమానికి మద్దతు ఇచ్చే అసోసియేట్ స్పాన్సర్లుగా వ్యవహరిస్తున్నాయి. వీటితో పాటు, ఇతర స్పాన్సర్లను కూడా ప్రకటించారు. ఈ కార్యక్రమం స్పాన్సర్ల వివరాలను కూడా వెల్లడించింది. సామ్రాజ్య ది సిల్వర్ కింగ్డమ్ 'ప్యూర్ సిల్వర్ సర్టిఫికేట్ పార్ట్నర్'గా, గురుస్ ట్రోఫీస్ 'ట్రోఫీ పార్ట్నర్' గా వ్యవహరిస్తున్నాయి. వారి సమష్టి మద్దతు, హైదరాబాద్ అభివృద్ధికి కృషి చేస్తున్న వ్యక్తులను, సంస్థలను గుర్తించాలనే వీఏఏ లక్ష్యాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు.వీఏఏ అవార్డ్స్ సీజన్ 2 లో మొత్తం 30 విభాగాలలో నామినేషన్లు స్వీకరిస్తారు. ఈ విభాగాలలో ముఖ్యంగా: వ్యవస్థాపక నైపుణ్యం, ఆరోగ్యం, సంక్షేమం, కళలు, సంస్కృతి, మీడియా, సామాజిక ప్రభావం, ప్రభుత్వ సేవ, విద్య, ఆవిష్కరణలు, యువ విజేతలు, క్రీడలు వంటివి ఉంటాయి. అదనంగా, ప్రాముఖ్యత కలిగిన స్థానిక బ్రాండ్లను 'లెజెండరీ అవార్డ్స్' ద్వారా, అభివృద్ధి చెందుతున్న వ్యాపారాలను 'ఎమర్జింగ్ అవార్డ్స్' ద్వారా వీఏఏ సత్కరిస్తుంది. దీని ద్వారా చరిత్రను, పెరుగుతున్న నాయకత్వాన్ని రెండింటినీ గౌరవించాలనే తమ సంకల్పాన్ని వీఏఏ బలోపేతం చేస్తుందన్నారు.

# కమ్మ సంఘం కార్తీక వనభోజన కార్యక్రమములో పిఎసి చైర్మన్ గాంధీ





**శేరిలింగంపల్లి,నవంబర్ 15 (ప్రజాజ్యోతి):** ఎస్.ఆర్ నగర్ కాలనీ లో జరిగిన ఎస్.ఆర్ నగర్ కమ్మ సేవా సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కమ్మ సంఘం కార్తీక మాస వన భోజన మహోత్సవం కార్యక్రమంలో కార్పొరేటర్లు సరళ,ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిఎసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... ఎంతో పవిత్రమైన కార్తీక మాసం సందర్భంగా ఎస్.ఆర్ నగర్ కమ్మ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస వన భోజన మహోత్సవం కార్యక్రమంను నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,ఇది ఒక శుభపరిణామం అని,కమ్మ సంఘం సభ్యులు ఐక్యత గా ఉండాలి. కమ్మ సంఘం సభ్యులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. మన కులం తో పాటు ఇతర కులస్తులను గౌరవిస్తూ వారి కి అన్ని విధాలుగా తోడుగా నిలవాలని, అందరూ కలిసి మెలిసి ఉండేలా సోదర భావంతో ఉండలని, అదేవిధంగా కమ్మ సంఘం కుటుంబ సభ్యులకు ఎల్లవేళల అందుబాటులో ఉంటానని,తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయి అని,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.కార్తీక మాస వన భోజనాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఒకే చోట చేరుకుంటామని, సమాచార మార్పిడి వీలుగా ఉంటుంది అని,అందరి యోగక్షేమాలు, చిరునామాలు తెలుసుకోవడానికి ఎంతగానో దోహదపడుతుంది అని, ఒక కుటుంబం గా మేలుగుతామని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.

# నిధులు సేకరిస్తూ అభివృద్ధికి సహకరిస్తూ

- విద్యార్థులకు బెల్టులు, బ్యాడ్జీలు పంపిణీ
- పిఆర్జి ఫౌండేషన్ ద్వారా బెల్టులు, బ్యాడ్జీల పంపిణీ



**యాచారం, నవంబర్ 15 (ప్రజాజ్యోతి):** పాఠశాల దినదిన ప్రవర్తమానమై మరింత అభ్యున్నతి సాధించాలని నిదులు సేకరిస్తూ నిత్యం విద్యార్థుల అభివృద్ధికి సహకరిస్తూ విద్యార్థులు విద్యలో మరింత రాణించేలా పాఠశాల మరింత ముందంజలో ఉండేలా కృషి చేస్తున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు ఉదయశ్రీ చెప్పారు. మండల పరిధిలోని మేడిపల్లి జడ్పీ హై స్కూల్లో శనివారం ప్రధానోపాధ్యాయురాలు ఉదయశ్రీ, పిఆర్జి ఫౌండేషన్ అధ్యక్షులు రవీందర్ గుప్తా ఆధ్వర్యంలో విద్యార్థులకు బెల్టులు, బ్యాడ్జీలు పంపిణీ చేశారు. స్వచ్ఛంద సంస్థల ద్వారా నిధుల సేకరణలో భాగంగా పిఆర్జి ఫౌండేషన్ అధ్యక్షులు రవీందర్ గుప్తా ద్వారా నిధులు సేకరించి విద్యార్థులకు బెల్టులు, బ్యాడ్జీలు పంపిణీ చేస్తున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు చెప్పారు. పూర్వ విద్యార్థుల, స్వచ్ఛంద సంస్థల సహకారంతో పాఠశాల అభివృద్ధి చెందుతుందని చెప్పారు. విద్యార్థుల అభివృద్ధికి సహకరించిన రవీందర్ గుప్తకు విద్యార్థులు, టీచర్లంతా కృతజ్ఞతలు చెప్పారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కార్పొరేటర్ ముద్దం నరసింహా యాదవ్

**బోయిన్ పల్లి, నవంబర్ 15 (ప్రజా జ్యోతి)**ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కంచి గీత బిక్షపతి కుమార్తె మయూరి %-% విశ్వనాథ్ నటరాజ్ వివాహ వేడుక తెలంగాణ గార్డెన్స్ బోయిన్పల్లిలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.బాలనగర్ మాజీ కార్పొరేటర్ నరేంద్ర చారి , సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, కూకట్పల్లి నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ఎజాజ్ భాయ్, 119 డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్ భాయ్, సెక్రటరీ హరినాథ్, ఖదీర్, డేవిడ్, లచ్చా గౌడ్, బుర్రీ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులకు జ్ఞానం ఆత్మవిశ్వాసంపై అవగాహన అవసరం

**- లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ ఫౌండర్ సీఈఓ కౌముది, ఎంఈఓ పురం దాస్**

**- ప్రభుత్వ పాఠశాలలో లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ వారి "చేతన" కార్యక్రమం ప్రారంభం**







**చేవెళ్ల నవంబర్ 15 (ప్రజా జ్యోతి):**విద్యార్థులు జ్ఞానం ఆత్మవిశ్వాసం పై అవగాహన కలిగి ఉండాలని లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్, ఫౌండర్ సీఈవో కౌముది, ఎంఈఓ పురం దాస్ అన్నారు. శనివారం లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ తెలంగాణ, చేతన పేరుతో రూపొందించిన సమగ్ర బాలల రక్షణ లైఫ్ స్కిల్స్ కార్యక్రమాన్ని,చేవెళ్ల మండలంలోని టీజీఎంఎస్, జడ్పీహెచ్ఎస్ బాయ్స్, జడ్పీహెచ్ఎస్ గర్ల్స్, కేజీబీవీ, జడ్పీహెచ్ఎస్ దేవుని ఎర్రవల్లి పాఠశాలల్లో చేవెళ్ల మండల విద్యాధికారి పురందాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ ఫౌండర్ సిఈఓ కౌముది, డైరెక్టర్ హర్ష చావ్లా పాల్గొన్నారు."చేతన కార్యక్రమం," నేడు పిల్లలు ఎదుర్కొనే సవాళ్లను సురక్షితంగా బాధ్యతగా ఎదుర్కొనేందుకు అవసరమైన జ్ఞానం, స్పష్టత, ఆత్మవిశ్వాసం జీవన నైపుణ్యాలను అందించడం కోసం రూపొందించబడిందని అన్నారు.
రేపటి భవిష్యత్తులో ధైర్యవంతమైన, బాధ్యతగా సామాజిక చైతన్యం కల పౌరులుగా ఎదగడానికి సహాయపడుతుందని, సూచించారు. ఎంఈఓ పురందాస్ మాట్లాడుతూ.. పాఠశాలల్లో చేతన వంటి సమగ్ర విద్యను బోధించడం ఎంత ముఖ్యమో వివరించి, ఈ కార్యక్రమాన్ని చేవెళ్ల మండలానికి తీసుకువచ్చినందుకు ఎల్ఎస్ఎఫ్‌కు అభినందనలు తెలిపారు. టీజీఎంఎస్ ప్రిన్సిపాల్ ఆర్. చిన్నెపు రెడ్డి మాట్లాడుతూ.. నేటి విద్యార్థులు తెలుసుకోవాలి మాట్లాడాలి, 'కాదు' అని చెప్పగలగాలి" అనే విషయాలను పిల్లలకు నేర్పడం అత్యంత అవసరం అని పేర్కొని, చేవెళ్లలో చేతన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎల్ఎస్ఎఫ్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఎల్ఎస్ఎఫ్ ఫౌండర్ శ్రీమతి కౌముది మాట్లాడుతూ.. ప్రతి చిన్నారికి విశ్వాసం, గౌరవం సరైన సమాచారంతో ఎదగడానికి హక్కు ఉందని, విద్యార్థుల సంక్షేమం కోసం పాఠశాలలతో కలిసి నిరంతరం పనిచేస్తున్నామని చెప్పారు.
ఇప్పటి వరకు లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్, బాలల మహిళల భద్రత, సాధికారత, ఋతు పరిశుభ్రత, విద్య, లింగ సమానత్వం, మానసిక ఆరోగ్యం వంటి రంగాల్లో 72,000 మందికి పైగా పిల్లలు, 41,000 మంది పెద్దలతో పని చేసింది. చేతన కార్యక్రమం ద్వారా ఈ ప్రభావాన్ని మరింతగా విస్తరించి, సురక్షితమైన, అవగాహనతో, సామర్థ్యంతో సహానుభూతితో వ్యవహరించే సమాజాన్ని నిర్మించడం ఎల్ఎస్ఎఫ్ లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ ఫౌండషన్, డైరెక్టర్ శ్రీమతి హర్ష చావ్లా, ఫౌండేషన్, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హరిహరుల సుతుడే అయ్యప్ప ఆడియో ఆవిష్కరణ

**- టి యూ డబ్ల్యూ జె రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి**

**- కుమ్మరి రామచందర్ గురు స్వామి**

**- సీనియర్ జర్నలిస్ట్ రెడ్డి మోని యాదయ్య ముదిరాజ్**





**మొయినాబాద్: నవంబర్ 15( ప్రజా జ్యోతి)** హరిహరుల సుతుడే అయ్యప్ప ఈ అవని పైన ఆశ్చర్యంగా వెలిసినాడే అయ్యప్ప అంటూ నూతనంగా ఆడియో ఆవిష్కరణ కుమ్మరి రామచంద్ర గురుస్వామి, కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, మోని యాదయ్య చేతుల మీదుగా మొయినాబాద్ మండల పరిధిలో శనివారం నాడు కనకమామిడి అయ్యప్ప స్వామి దేవాలయంలో కనకమామిడి గ్రామానికి చెందిన కుంటి వెంకట్ రెడ్డి ఏర్పాటుచేసిన మహాపడిపూజ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా అలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు నిర్మాతగా రచన గానం తలారి శ్రీనివాస్ ఏర్పాటు చేసిన సిడి ఆడియో ఆవిష్కరణ చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ కార్తీక మాసంలో ప్రతిఏటా అయ్యప్పమాల ధరించి నిష్ట నియమాలతో అంకిత భావంతో 41 దీక్షలు పూర్తిచేసుకుని శబరిమలలో కొలువుదీరిన మణికంఠుని దర్శనం చేసుకుంటారు ఈ సందర్భంగా అయ్యప్ప చరిత్రను ఒక పాట రూపంలో చిత్రీకరించి భక్తులకు అర్థం అయ్యేవిధంగా రూపొంది ంచిన నిర్మాత బేగరి రాజు రచన గానం తలారి శ్రీనివాస్ కళాకారులను అందరూ ప్రశంసించారు ఈ కార్యక్రమంలో కుమ్మరి జనార్దన్, రాజు గౌడ్, కొట్టం సంపత్ కుమార్, అవుసుల శేఖర్ చారి, చాకలి యాదయ్య,రాజు నాయక్, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు,

## కామరెడ్డికి తరలి వెళ్లిన బీసీ ఉద్యమ నేతలు

**ఎల్బీనగర్ నుంచి పదుల సంఖ్యలో కార్లు ర్యాలీ**

**మహనీయుల విగ్రహాల వద్ద జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** 42శాతం బీసి రిజర్వేషన్ల సాధన సమితి ఆధ్వర్యంలో కామారెడ్డిలో నిర్వహిస్తున్న బీసీ ఆక్రోశ సభకు ఎల్బీనగర్ నుంచి ఉద్యమకారులు భారీగా తరలి వెళ్లారు. ఎల్బీనగర్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీసీ ఉద్యమ నేతలు మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించేంత వరకు నిరంతరం పోరాటాలు చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. 42బీసీ శాతం రిజర్వేషన్లు సాధన ఉద్యమం రోజురోజుకు తెలంగాణ రాష్ట్రంలో బలోపేతం అవుతోందని ,కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే దిగివచ్చి 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారు హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డిలో బీసీలకు ఇచ్చిన హామీ లు అమలు చేసేందుకు తక్షణమే పూనుకోవాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 42 శాతం బీసీ సాధన సమితి ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి ఆలేటి శ్రీనివాస్ గౌడ్, బీసీ కులాల సమన్వయ సంఘం అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత, బీసీఐఎఫ్ వ్యవస్థాపక సభ్యులు చామకూర రాజు, కె వి గౌడ్, విశ్వనాధుల పుష్పగిరి, బొల్లంపల్లి ఆంజనేయులు, దుస్స యాదగిరి నేత,, తండ ఉపేంద్ర యాదవ్, పెద్ది జగదీష్ నేత, పాలకూరి అశోక్ గౌడ్ సోషల్ జస్టిస్ పార్టీ నాయకులు బాలస్వామి, రాఘవేందర్ ముదిరాజ్, గోర శ్యామన్న, వేముల కొండల గౌడ్, చంద్రశేఖర్, కరీం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజాసేవలో ప్రతినిత్యం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ నవంబర్ 15 (ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి పలు వినతులు, ఆహ్వానాలు అందజేయగా సానుకూలంగా స్పందించారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ,

**- నాగసముందర్ శ్రీ వివేకవాణి పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం,**



**ధారూర్ నవంబర్ 15(ప్రజా జ్యోతి)** బాలల దినోత్సవ సందర్భంగా శనివారం నాడు మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో శ్రీ వివేక వాణి పాఠశాలలో స్వయం పరి పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు,విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠశాలలో ఉన్నటు వంటి బాధ్యతలను పంచుకొని పాఠశాలను స్వయంగా నడిపించడం ఎలాగో దానిలోని మెలకువలను తెలుసుకున్నారు.విద్యార్థులే ఉపాధ్యాయులై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గా బాధ్యతలు స్వీకరించి పాఠశాల మరియు పాఠశాలను ఒక రోజు నడపడంలో గల మెళకువలు సాధక బాధకాలను తెలుసుకున్నారు.ప్రతి వ్యక్తి తన వ్యవస్థలో ఉన్నటువంటి పరిస్థితులు,పని భారం, పనితనం,తెలుసుకోవడం వల్ల నిష్ణాతులు కావడానికి అవకాశం ఉంటుంది.అలాగే విద్యార్థుల తల్లిదండ్రులకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో లోసమావేశంలో పాఠశాల లోని కార్యక్రమాలు మరియు విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాఠశాల అంటే తల్లితండ్రులు మరియు ఉపాధ్యాయులు సమన్వయంతో కలసి పనిచేయాల్సిన అవసరం గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అగ్గనూరి నర్సింలు, వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అగ్గనూరి భారతమ్మ,బోనకుర్తి,రమ్య శ్రీ, దుబ్బ సరిత,రుమ్మ పార్వతమ్మ,విద్యార్థుల తల్లితండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.వారు విద్యార్థులను అభినందించారు.అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం చేశారు.ప్రతి విషయం నందు ఇద్దరికి ప్రథమ,ద్వితీయ బహుమతులు అందజేశారు.

## నేడు సీనియర్ నాయకులు రామచంద్రయ్య,లక్ష్మి దంపతుల షష్టిపూర్తి కార్యక్రమం



**ధారూర్ నవంబర్ 15( ప్రజా జ్యోతి)** 60 సంవత్సరాల దాంపత్య జీవితం శ్రీ వెంకటేశ్వర స్వామి, తుల్జా భవాని మాత, ఆశీస్సులతో పూర్తి చేసుకున్న సందర్భంగా షష్టిపూర్తి కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని నాగసముందర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు కమ్మరి రామచంద్ర య్యు,లక్ష్మి, ఆదివారం నాడు కోట్ పల్లి మండలం ఇందోల్ గ్రామంలోని లింగమయ్య దేవస్థానం లో కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అందరూ పాల్గొని దీవించి ఆశీర్వాదాలు ఇవ్వాలని వారు కోరారు.